ప్రకాశం జిల్లా తేది:08.08.2022

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము : ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్ గారు

*Cr.No.145/2022 U/S 10 of The Prohibition of Child marriage Act-2006 of Komarole PS.*

వివరణ: కొమరోలు మండలానికి చెందిన వ్యక్తి తన యొక్క మైనర్ కుమార్తె (16 సం) ను తన చెల్లెల కుమారుడైకు ఇచ్చి బాల్యవివాహం చేయుచున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఐ.సి.డి.ఎస్, రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు బాల్యవివాహం చేయరాదని, తగిన కౌన్సిలింగ్ ఇవ్వగా, తాను తన కుమార్తె బాల్యవివాహం చేయనని అంగీకార పత్రం రాయించి ఇచ్చి, నమ్మబలికి, గోప్యంగా తేదీ.07.08.2022 రహస్యంగా తన మైనర్ కుమార్తెకు వివాహం చేయడం జరిగింది.

దీనిపై సమగ్ర విచారణ చేసి M.రాజా రమేష్ ప్రేమకుమార్, తహసిల్దార్, కొమరోలు మండలం వారు ఇచ్చిన రిపోర్టు మేరకు బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం సదరు మైనర్ బాలిక తండ్రిపై కొమరోలు ఎస్సై గారు కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే ఈ బాల్య వివాహంలో పాల్గొన్న వ్యక్తులు మరియు వివాహం చేసుకున్న వ్యక్తిపై కూడా బాల్య వివాహ నిరోధక చట్టం కింద తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

18 సంవత్సరాల వయస్సు నిండని మైనర్ బాలికలకు వివాహం చేసినట్లయితే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు.

